www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 29 | మార్చి | 2025 పేజీలు 8

## ఇఫ్తార్ దావత్‌లు సోదరభావాన్ని పెంపొందిస్తాయి..




# ఒక్కడైతేనేం..!

### - కమ్యూనిస్టు విలువ తెలిపిన కూనంనేని










**ప్రజాపక్షం/ఖమ్మం :** చట్టసభలలో కమ్యూనిస్టులు ఉంటే ప్రజలకు ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు ఏమి మేలు జరుగుతుందో తెలంగాణ శాసనసభలో సిపిఐ శాసన సభ్యుడు కూనంనేని సాంబశివరావు రుజువు చేశారు. సంఘటిత, అసంఘటిత కార్మికులకు, విద్యార్థి యువజనులు, వేతన జీవులు, రైతులు ఇలా ఏ వర్గమైనా వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సభ ద్వారా అటు ప్రభుత్వం దృష్టికి ఇటు సమాజం దృష్టికి తీసుకు వచ్చి పరిష్కారానికి కృషి చేశారు. సమస్యను ఎత్తిచూపడమే కాదు దానికి పరిష్కారం చూపించడం ద్వారా శాసనసభలో కూనంనేని తనదైన పంథాను కొనసాగించారు. ఒకరిద్దరు కమ్యూనిస్టులు గెలిచి ఏమి చేస్తారు అధికారంలోకి వస్తారా, రాజ్యాలు ఏలతారా అని హేళన చేసే వారి నోళ్లు మూతపడేలా తెలంగాణ శాసనసభలో కూనంనేని వ్యవహరించారు. మంచిని మంచి అంటూనే పొరపాట్లను ఎత్తి చూపుతూ పొరపాట్లు పునరావృతం కారాదంటూ గట్టిగానే పాలక పక్షాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం చేసిన పనులను

మిగతా 2లో..

## ఇటుక బట్టీలకు చెరువు మట్టి



### -చెరువు నీళ్లు వదిలి బచ్చోడుకు మట్టి
### -చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** ఇటుక బట్టి వ్యాపారస్తుల ఆగడాలు అడ్డు అదుపు లేకుండా పోతున్నాయి. తిరుమలాయపాలెం మండలంలో పలు గ్రామాల్లో అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు. మండల పరిధిలోని తిరుమలాయపాలెం బచ్చోడు మాదిరిపురం గ్రామాల్లో ఇటుక బట్టీల వ్యాపారస్తులు ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడి స్థానిక నాయకులు అండతో అక్రమ వ్యాపారం చేస్తూ పకృతి సంపదను కొల్లగొడుతున్నారు. వివరాల్లోకెళ్తే తిరుమలాయపాలెం నుండి ములకలపల్లి వెళ్లే రహదారిలో ఇటుక బట్టి బచ్చోడు బచ్చోడు తండా మధ్యలో ఇటుక బట్టి మహ్మదాపురం గ్రామ పంచాయతీలోని ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి వెంట189 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమి లో అక్రమ ఇటుక బట్టి వీరంతా ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఇటుక వ్యాపారులు రైతుల వద్ద వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ వ్యాపారం చేస్తూ లక్షల దండుకుంటూ చెరువు మట్టిని కలప ను ఇటుక బట్టి ల నిర్వహణకు వాడుకుంటూ ఖమ్మం నగరానికి ఇటుకను విక్రయిస్తూ లక్ష రూపాయలు దండుకుంటున్నారు. ఇటుక బట్టీల్లో మైనర్ బాల బాలికలను పనిలో పెట్టుకుని వారి శ్రమను దోచుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలకు చిరు వ్యాపారులకు విద్యుత్ సరఫరా లో కేటగిరీ 2 మీటర్ ద్వారా విద్యుత్ చార్జీలను వసూలు చేస్తుంది కానీ వందలాది

మిగతా 2లో..

## ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పనిచేసే విధంగా చర్యలు




### -రైతులకు ప్రత్యామ్నాయంగా అదనపు ఆదాయ మార్గాలు అన్వేషించాలి
### -ప్యాక్స్ సభ్యత్వం యాక్టివ్‌గా ఉండేలా చర్యలు
### -సమీక్షా సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పనిచేయాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు ఆశించిన రీతిలో పనిచేయడం లేదన్నారు. రైతులకు సరైన సమయంలో తక్కువ వడ్డీతో పెట్టుబడి అందించడం రైతుల నుంచి డిపాజిట్ సేకరణ జరగాలన్నారు. ప్యాక్స్‌లో ఉన్న సభ్యులు యాక్టివ్‌గా ఉండేలా చూడాలన్నారు. ప్యాక్స్ రైతులకు ఉపయోగపడే నూతన కార్యక్రమాలను చేపట్టేలా ప్రణాళిక చేయాలన్నారు. జిల్లాలో ఎన్ని ప్యాక్స్ సరిగ్గా పని చేస్తున్నాయో వివరాలు సేకరించి రిపోర్ట్ అందించాలన్నారు. ప్యాక్స్ ద్వారా రైతులకు నూతన సాగు పద్దతులు, ఫిష్ ఫార్మింగ్, ఫిష్ పాండ్స్ ప్రత్యామ్నాయ పంటల సాగు వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు సమావేశాల నిర్వహణ షెడ్యూల్ తయారు చేయాలన్నారు.

మిగతా 2లో..

# ఒక్కడైతేనేం..!

(మొదటిపేజీ తరువాయి)

ప్రశంసిస్తూనే ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని వాటి సంగతి ఏమిటని నిలదీసిన తీరు భవిష్యత్తులో కమ్యూనిస్టుల అవసరాన్ని గుర్తించేలా చేసింది. సిపిఐ కాంగ్రెస్‌కు మిత్రపక్షంగానే కాకుండా నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించిందనడానికి బడ్జెట్ సమావేశాల్లో కూనంనేని ప్రసంగాలే నిదర్శనం. ఎర్రజెండాను మోస్తూ శాసనసభలో ఒకే ఒక సభ్యుడు ఉన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న విభిన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చి కమ్యూనిస్టులు ఉంటే ప్రజా సమస్యలు ఎలా ప్రభుత్వం దృష్టికి వస్తాయో కమ్యూనిస్టుల అవసరం ఏమిటో నొక్కి చెప్పారు. ప్రతిపక్షం అంటే పరుష పదజాలంతో అధికార పక్షాన్ని విమర్శించడం, వ్యక్తిగత విషయాలను ప్రస్తావించడం అధికార పక్ష సభ్యులైతే విపక్షాలపై విరుచుకుపడడం కాదని తన ఉపన్యాస వ్యవహార శైలితో కూనంనేని తోటి సభ్యులకు తెలియజేప్పరనడంలో సందేహం లేదు. ప్రజల పక్షాన ప్రశ్నించేటప్పుడు విపక్షం, మంచి చేసినప్పుడు అది మిత్రపక్షం అన్న నీతిని ఆయన శాసనసభ సమావేశాల చివరి వరకు కొనసాగించారు. రాష్ట్రంలో ఉద్యోగ భద్రత లేక, వేతనాలు లేక చావలేక బతుకుతున్న జర్నలిస్టుల సమస్యలపై సభలో వాయిదా తీర్మానం ఇచ్చి పూర్వ జర్నలిస్టుగా తన బాధ్యతను నిర్వర్తించారు. మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్‌వాడీ ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చి పరిష్కారించాలని కోరారు. ప్రభుత్వ విద్యకు సంబంధించి కూనంనేని మాట్లాడిన తీరు విద్యా రంగ ప్రముఖుల, మేధావుల ప్రశంసలు అందుకుంది. విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు తరానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని విద్యకు బడ్జెట్‌లో 14 శాతం నిధులు కేటాయించాలని కూనంనేని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. సింగరేణి పరిరక్షణ కోసం ఆయన చేసిన సూచనలు సింగరేణి భవితవ్యాన్ని కాపాడేలా ఉన్నాయని అన్ని కార్మిక సంఘాల నేతలు ప్రశంసించడం గమనార్హం. వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ శాసనసభ్యునిగా చేసిన సూచనలపై విస్తృత చర్చ సాగింది. మిత్ర పక్ష శాసనసభ్యుడే అయిన రుణ మాఫీపై ఆయన ప్రభుత్వ వైఫల్యాన్ని కాస్త ఘాటుగానే ఎత్తిచూపారు. జనగామ జిల్లాలో ఒక గ్రామంలో ఇద్దరు రైతులకే రుణమాఫీ జరిగిందంటూ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు ప్రభుత్వంపై రుణమాఫీ విషయంలో అనేక ఆశలు పెంచుకున్నారని ఆశలకు అనుగుణంగా వ్యవహరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రుణమాఫీ కాని రైతుల విషయంలో సాంకేతికతను సాకుగా చూపి జాప్యం చేయడం తగదని స్పష్టం చేసిన కూనంనేని రైతు భరోసా, పంటల బీమా, పంటలకు గిట్టుబాటు ధరలు ముఖ్యంగా మిర్చి ధర తగ్గింపు విషయం కూడా సభ దృష్టికి తీసుకువచ్చారు. పంటల బీమా, రైతు బీమా విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి రైతాంగానికి నష్టం కలిగించేలా ఉందన్నారు. ప్రజా ఆరోగ్యం, అభివృద్ధి సహా పలు అంశాలను శాసనసభలో ప్రస్తావించి శెభాష్ అనిపించుకున్నారు. చట్టబద్ధమైన ప్రణాళికాబద్ధంగా ఉన్న బిఆర్‌ఎస్ సభ్యుల ప్రశ్నలకు మద్దతునిస్తూనే బిఆర్‌ఎస్ తన పాలనలోని తప్పిదాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నాన్ని మాత్రం గట్టిగానే ప్రశ్నించారు. మొత్తంగా సంఖ్యా బలంతో సంబంధం లేకుండా ప్రజా సమస్యలను ప్రజల దృష్టికి తీసుకు రావడంతో పాటు ప్రజల పక్షాన నికరంగా నిలబడేది కమ్యూనిస్టులేనని నిరూపించిన కూనంనేని ఒక్కడైతేనేం పదుల సంఖ్యలో సభ్యులున్న పార్టీలు చేయలేని పని ఒక్కడిగా తాను చేసి కమ్యూనిస్టుల విలువలను మరోసారి చాటారు. ప్యానల్ స్పీకర్‌గాను బాధ్యతలు నిర్వర్తించి సభను తనదైన రీతిలో నడిపించారు.

# ముగిసిన విషాదం

- ఎట్టకేలకు బయటపడ్డ రెండు మృతదేహాలు
- కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆందోళన
- ఎంఎల్‌ఏ హామీతో విరమణ
- బాధితకుటుంబాలను పరామర్శించిన రేగా







**ప్రజాపక్షం/భద్రాచలం :** రెండు రోజుల పాటు చోటు చేసుకున్న విషాదం శుక్రవారం నాటితో ముగిసింది. బుధవారం మధ్యాహ్నం ఆరు అంతస్థుల భవనం ఒక్క సారిగా పేక మేడలా కుప్పకూలిన విషయం విధితమే. ఈ ఘటనలో కూలీ పనులు నిర్వహిస్తున్న ఇద్దరు మేస్త్రీలు శిథిలాల క్రింద నలిగిపోయి మృత్యువాత పడ్డారు. తొలి రోజు అర్థరాత్రి 2 గం.తర్వాత కామేశ్వరరావు మృత దేహం వెలికితీసిన రెస్క్యూ బృంధం, అత్యంత కష్టం మీద అదే శిథిలాల్లో నుండి గురువారం అర్ధరాత్రి 2 తర్వాత ఉపేందర్ మృతదేహాన్ని బయటకు తీశారు. ఆరు అంతస్థుల భవనం కుప్పకూలిపోవడం, నేరుగా క్రిందికి పడిపోవడంతో పెద్ద ఎత్తున శిథిలాలు పోగు చేసుకున్నాయి. వీటిని రెండు ప్రొకెన్ల సహాయంతో ఎడతెరిపి లేకుండా తొలగించారు. సింగరేణికి చెందిన రెస్క్యూ టీం సభ్యులు కొంచం అవకాశం దొరికినా లోనికి దూరి విధులు నిర్వహించారు. రెండు మృతదేహాలను బయటపడటంతో రెస్క్యూ ఆపరేషన్ ముగించారు. శిథిలాల్లో కూలీలు కూడా నలుగురు ఉన్నారనే వార్తలు వచ్చినప్పటికీ ఎలాంటి ఆచూకీ లేకపోవడంతో అధికారులు సైతం ఊపిరి పీల్చుకున్నారు. రెండు మృతదేహాలను ప్రభుత్వం ఏరియా ఆస్పత్రి మార్చురీలోకి తరలించారు. దీంతో మార్చురీ ముందు కుటుంబ సభ్యులతో పాటు పలు రాజకీయ పార్టీలు ఆందోళనకు దిగాయి. కుటుంబాలను ఆదుకోవాలంటో బాధితులు పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యుల రోధనలతో ఆస్పత్రి ప్రాంగణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృత దేహాలను చూసేందుకు రెండు కుటుంబాలకు చెందిన వారు చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఇదిలా ఉండగా సంఘటనా స్థలానికి చేరుకున్న ఎంఎల్‌ఏ తెల్లం వెంకట్రావు మృతుల కుటుంబాలను స్వయంగా కలిసి పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున మృతుల కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇంటి యజమానికి నుండి మృతుల ఒక్కొక్క కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం ఇప్పించేందుకు ఏర్పాట్లు చేస్తామని, పిల్లల చదువులు, వారి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇస్తామని, కుటుంబాలకు తక్షణమే డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయిస్తామని అన్నారు. ఎంఎల్‌ఏ నుండి స్పష్టమైన హామీ రావడంతో మృతదేహాలను పోస్టుమార్టం చేసేందుకు కుటుంబీకులు అంగీకరించారు. దహన సంస్కారాల నిమిత్తం ఎంఎల్‌ఏ ఒక్కొక్కకుటుంబానికి రూ.10 వేలు చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ దామోదర్ రావు మాట్లాడుతూ బాధిత కుటుంబాల వారికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. మాజీ ఎంఎల్‌ఏ, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బాధిత కుటుంబాల పరామర్శించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తామని, అదే విషయాన్ని కలెక్టర్, ఆర్‌డిఓకు తెలియజేసి పరిహారం త్వరితగతిన అందేలా చూస్తామని చెప్పారు. అనంతరం ఆర్‌డిఓతో ఆయన మాట్లాడి పరిహారం వీలైనంత త్వరగా అందేలా చూడాలని కోరారు. వామపక్షాల నాయకులు సైతం బాధితులకు అండగా నిలిచి ప్రభుత్వం కుటుంబాలను ఆదుకోవాలని, నష్టపరిహారం ఇవ్వాలని పట్టుపట్టారు. మూడు రోజుల పాటు సాగిన ఉత్కంఠ వాతావరణానికి రెండు మృతదేహాలు బయటపడి, కుటుంబాలను ఆదుకునేందుకు హామీ ఇవ్వడంతో తెరపడింది.

## ఇఫ్తార్ దావత్‌లు సోదరభావాన్ని పెంపొందిస్తాయి..



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఇఫ్తార్ దావత్‌లు సోదర భావాన్ని పెంపొందిస్తాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఐక్యతే మన బలమని ఐక్యత దిశగా ప్రతి ఒక్కరూ పయనించాలని ఆయన సూచించారు. శుక్రవారం ఖమ్మంలో జరిగిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆచార వ్యవహారాలను గౌరవించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. పవిత్ర రంజాన్ మాసం సమాజంలో శాంతిని నెలకొల్పుతుందని తుమ్మల తెలిపారు. కఠినమైన ఉపవాస దీక్షలు వారి కుటుంబంతో పాటు యావత్ సమాజానికి శాంతిని , ప్రేమను, సోదరభావాన్ని, దాతృత్వాన్ని పెంపొందించడానికి సహకరిస్తాయన్నారు. ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పలువురు అధికారులు, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పనిచేసే విధంగా చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

సింగరేణి మండలంలో కోతుల బాధ అధికంగా ఉందని వీటి పరిష్కారానికి రైతులు ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై స్టడీ చేయాలన్నారు. రైతులకు ఇతర ఆదాయ మార్గాలు ఎలా కలిగించాలనే అంశంపై కూడా ప్యాక్స్ పనిచేయాలన్నారు. ఏప్రిల్ నెల నుంచి ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పనిచేయాలన్నారు. పశు సంవర్ధక, మత్స్యశాఖ ద్వారా రైతులకు ప్రత్యామ్నాయంగా ఆదాయం లభించేలా పథకాలను రూపొందించాలన్నారు. రెగ్యులర్‌గా ప్యాక్స్ సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద మూడు ప్యాక్స్ ద్వారా వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్‌కు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. రైతుల ఉత్పత్తి మార్కెటింగ్ సౌకర్యం కల్పించే అంశంలో కూడా ప్యాక్స్ పనిచేయాలన్నారు. ప్యాక్స్ లోని యాక్టివ్ సభ్యులను తీసుకుని ఎఫ్‌పివో ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఈవో దీక్షారైనా, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ ఎల్. సుజిత్‌కుమార్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి జి. గంగాధర్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి డి. పుల్లయ్య, జిల్లా మత్స్య శాఖాధికారి జి. శివప్రసాద్, జిల్లా పశు సంవర్ధక శాఖ ఏడి కె. శ్రీరమణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలకు చెరువు మట్టి

(మొదటిపేజీ తరువాయి)



మెగావాట్ల యూనిట్ల కరెంటును ఇటుక బట్టీలకు ఎలాంటి అనుమతులు లేకుండా మీటర్లు లేకుండా వాడుతుంటే విద్యుత్ అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తకుండా చోద్యం చూస్తున్నారు. తిరుమలాయపాలెం పాతర్లపాడు బచ్చోడు సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ ఇటుక బట్టి నిర్వాహకులు విద్యుత్తు చోరీ చేస్తుంటే విద్యుత్ అధికారులు ఇటుక బట్టి నిర్వాహకుల ప్రలోభవలకు గురై పట్టించుకోవట్లేదని విమర్శలు వస్తున్నాయి. బీరోలు చెరువు నుండి అర్ధరాత్రి సమయంలో బచ్చోడు తండా ఇటుక బట్టీలకు అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తున్నారని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ పోలీస్ మైనింగ్ విద్యుత్ ఇరిగేషన్ అధికారులు స్పందించి అక్రమ ఇటుక బట్టి వ్యాపారస్తులపై చర్యలు తీసుకుంటారా లేకుంటే జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ స్పందిస్తారా అనేది వేచి చూడాలి.

# జాతీయ ఆరోగ్య మిషన్ దరఖాస్తులు సకాలంలో ఇవ్వండి

**-డిఎంఅండ్‌హెచ్‌వో కళావతిబాయి**

**ప్రజాపక్షం/ఖమ్మం :** జాతీయ ఆరోగ్య మిషన విభాగంలో తాత్కాలిక అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేయుటకు దరఖాస్తులకు వచ్చే నెల నాల్గవ తేదీ చివరి అవకాశమని డిఎంఅండ్‌హెచ్‌వో కళావతిబాయి తెలిపారు. 18 ఏళ్ల నుండి 44 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చునని ఆమె సూచించారు. సపోర్ట్ ఇంజనీరింగ్ పోస్టుకు బిటెక్ పూర్తి చేసి నాలుగు సంవత్సరాల అనుభవం కలిగిన బిసిఏ, ఎస్సి, ఎస్టి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామన్నారు. సైక్రియాట్రిస్టు పోస్టుకు సంబంధించి ఎండి సైక్రియాట్రీ పూర్తి చేసి రెండేళ్లు అనుభవం కలిగిన మల్టీజోన్ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా పూర్తి వివరాలతో నమోదు చేసుకోవాలని కళావతిబాయి సూచించారు.

# సంస్థ పరిరక్షణ.. కార్మికుల సంక్షేమం కోసమే సమ్మె

**-హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యం**
**-సమస్యల పరిష్కారం దిశగా ఆలోచన చేయని యజమాన్యం**
**-ఆర్టిసి జేఏసి నేతలు**




**ప్రజాపక్షం/ఖమ్మం :** ఆర్టిసి సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా సమ్మెకు సిద్ధమవుతున్నట్లు ఆర్టిసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు స్పష్టం చేశారు. ఆర్టిసి కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయడం లేదని సమస్యల పరిష్కారంలోనూ, హామీల అమలులోనూ ప్రభుత్వం వైఫల్యం చెందిందని వారు ఆరోపించారు. ఆర్టిసి జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం రీజియన్ సమావేశం శుక్రవారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో జేఏసి ఛైర్మన్ వెంకన్న మాట్లాడుతూ ఆర్టిసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతన సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకునే దిశగా ఈ ప్రభుత్వం లేదన్నారు. ఆధునీక సౌకర్యాలతో ఆర్టిసి అభివృద్ధి చేస్తామని చెప్పి అందుకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని వెంకన్న తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సులను తెచ్చి ఆర్టిసిని ప్రైవేటు పరం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఆర్టిసి కార్మికుల సమస్యలకు సంబంధించి కార్మిక శాఖను ఆశ్రయిస్తే రకరకాల కారణాలు చూపుతూ చర్చలు వాయిదా వేస్తున్నారని వెంకన్న తెలిపారు. ఏప్రిల్ ఒకటిన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడంతో పాటు కార్మికుల సమక్షంలోనే సమ్మె తేదీని ప్రకటిస్తామని వెంకన్న స్పష్టం చేశారు. కొందరు ఆర్టిసి కార్మిక నాయకులు కార్మికులను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. సిసిఎస్ బకాయిలు రూ. 900 కోట్లు ఉన్నాయని, పిఎఫ్ బకాయిలు రూ. 1250 కోట్లు ఉన్నాయని వెంటనే విడుదల చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేయాలని వెంకన్న కోరారు. వేతన సవరణపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. యజమాన్య వైఖరి సరిగ్గా లేదని అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని వెంకన్న తెలిపారు.

**41వేల మంది భవితవ్యం ప్రశ్నార్థకం : థామస్ రెడ్డి**

ప్రభుత్వ తీరుతో 41వేల మంది ఆర్టిసి కార్మికుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని జేఏసి కో ఛైర్మన్ థామస్ రెడ్డి ఆరోపించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తే స్పందించే నాథుడే లేడని ఆయన తెలిపారు. మీడియా సమావేశంలో థామస్‌రెడ్డి మాట్లాడుతూ కాలుష్య నివారణ బస్సులకు తాము వ్యతిరేకం కాదని ఆ బస్సుల కొనుగోలుకు 50 శాతం సబ్సిడీ ప్రైవేటు సంస్థకు ఇవ్వడం నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్పొరేట్ సంస్థలకు కోటి రూపాయల సబ్సిడీ ఇవ్వాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. గతంలో ఆర్టిసిలోకి కొత్త సర్వీసులు వచ్చినప్పుడు ఆర్టిసి సిబ్బందికి శిక్షణనిచ్చి నడిపించే వారని కానీ ఇప్పుడు ప్రైవేటు సంస్థలకు ఏకంగా డిపోలనే దారాదత్తం చేస్తున్నారన్నారు. ఇదే జరిగితే భవిష్యత్తులో ఆర్టిసి మనుగడే ప్రశ్నార్థకమవుతుందన్నారు. మహాలక్ష్మి తో ఆర్టిసి ఆదాయం పెరిగిందని ప్రయాణికుల సంఖ్యకు తగిన రీతిలో సిబ్బంది నియామకం, సర్వీసులను పెంచకపోవడంతో కార్మికులపై అధిక భారం పడుతుందన్నారు. ఇదే సమయంలో అధికారులు కార్మికులను వివిధ రకాలుగా వేధిస్తున్నారని 600 మంది కార్మికులపై వివిధ కేసులు ఉన్నాయని థామస్‌రెడ్డి తెలిపారు. స్మార్ట్‌కార్డు కోసం చేసిన ప్రయత్నాలు ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.ఆర్టిసి కార్మికుల సంక్షేమం, సంస్థ పరిరక్షణ ప్రజాసేవే లక్ష్యంగా జరుగుతున్న సమ్మెకు యావత్ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసి నాయకులు కెఎస్ పాల్ (ఎన్ఎంయు), యాదయ్య (బికెయు), సుద్దాల సురేష్ (కార్మిక పరిషత్)తో పాటు వివిధ సంఘాల నాయకులు పాటి అప్పారావు, నామ వీరభద్రం, పిల్లి రమేష్, జిఎస్ రావు, యాదగిరి, జి. నారాయణ, ఎల్ఆర్‌కె రావు, అరుణ, వై. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల పొట్ట కొడుతున్న మోడీ ప్రభుత్వం

**బికేఎంయు వర్కింగ్ ప్రెసిడెంట్ దండు**





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చి, కూలీల పొట్ట కొట్టేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయూ వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ. మండల పరిధిలోని రామానగరంలో ఉపాధి కూలీల మహాసభ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బికేఎంయు వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ కూలీలకు బడ్జెట్లో నిధులు కోత పెట్టి, వారిని ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కోట్లాది మంది కూలీలకు అతికొద్ది కేటాయింపులు చేసిన ప్రభుత్వం, పని జరిగే ప్రదేశాలలో రెండు సార్లు ఫోటోలు తీసే విధంగా చేసిందని, వేసవి అలవెన్స్ లు రద్దు చేసి కూలీల జీవితాలతో ఆడుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమిలేని కూలీలకు ఇస్తానన్న రూ.12 వేలు వెంటనే చెల్లించాలని, ఉపాధి హామీ పథకానికి సంబంధం లేకుండా భూమిలేని ప్రతి కుటుంబానికి రూ.12 వేల వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పనులు కల్పించి రోజు కూలి రూ.600 ఇవ్వాలన్నారు. టెంటు, మంచి నీళ్లు, వేసవి అలవెన్స్ లు కూలీలకు అందించాలన్నారు. ఉపాధి కూలీలకు రావాల్సిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారం కోరుతూ బికేఎంయు ఆధ్వర్యంలో 15 రోజుల పాటు గ్రామ, గ్రామాన ఉపాధి కూలీల సమస్యలపై ఆందోళన నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు కేసపోగు ముత్యాలు, వేముల నాగేష్, నల్లపాటి కృష్ణ, పిల్లి కుమారి, ఒంటెద్దు సుజాత, తోట నాగేశ్వరావు, పలగాని చంద్రకళ, వాడపల్లి రాధా, వాసు, వెంకటేశ్వరరావు, పిల్లి రాహేలు, నాగ నాగరత్నం, జీవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటాం

**- దెందుకూరు సొసైటీ ఛైర్మన్ కోట వెంకటకృష్ణ**




**ప్రజాపక్షం/ మధిర :** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దెందుకూరు సొసైటీ ఛైర్మన్ కోట వెంకటకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధి దెందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు సకాలంలో రుణాలు అందించడంతో పాటు సబ్సిడీ ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ కింద రూ.3.5కోట్లు రుణమాఫీ అయిందని తెలిపారు. సంఘం ఖాతాదారులు సంఘంలో తీసుకున్న రుణాలు క్రమం తప్పకుండా చెల్లించి సంఘం ఆర్థిక ఎదుగుదలకు తమ తోడ్పాటు అందించాలని కోరారు. అనంతరం ఖాతాదారులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సబ్ రిజిస్టర్ ఏడుకొండలు, సంఘం సెక్రటరీ నెలకుదుటి వెంకటేశ్వరరావు, ఎస్ఎస్ఇ సెక్రటరీ అయితం శ్రీనివాసరావు, సంఘం డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన కందాళ



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పర్యటించారు. తిరుమలాపురం, పైనంపల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు ను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, నాయకులు మరికంటి రేణుబాబు, కమదన ప్రవీణ్, కుక్కల సామేల్, తెల్లగొర్ల లింగస్వామి, సిద్ధయ్య, మాదాసు ఆదాం, పిడమర్తి అఖిల్, ఎర్రా కోటేశ్వరరావు, లింగం యలమంద తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ ఇన్సూరెన్స్ రూ.1.23 లక్షల చెక్కు అందజేత



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలంలోని మండ్రాజుపల్లి గ్రామానికి చెవుల తిరపతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె ప్రతీ నెలా రూ.699 చొప్పున 33 నెలలు పాటు పోస్టల్ లో ప్రీమియం చెల్లించారు. ఆమె మొత్తం రూ.28 వేల వరకు చెల్లించారు. ఆమె మృతి చెందటంతో పోస్టల్ ఇన్సూరెన్స్ రూ.1.23 లక్షల విలువైన చెక్కును శుక్రవారం మృతురాలి భర్త చెవుల శ్రీను కు తపాలా శాఖ ఇన్స్పెక్టర్ పడాల శ్రీనివాస్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తపాలా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోస్టల్ ఇన్సూరెన్స్ వలన అనేక ప్రయోజనాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యంఓలు నాగేశ్వరరావు, లక్ష్మణరావు, మండ్రాజుపల్లి పోస్ట్మాస్టర్ అనూష, తిరుమలాపురం పోస్ట్ మాస్టర్ సుచిత, గ్రామస్తులు బుచ్చయ్య పాల్గొన్నారు.

# ఆదర్శ సొసైటీగా నిలిపేందుకు సహకరించాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** జిల్లాలోనే పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ను ఆదర్శ సోసైటీ గా తీర్చిదిద్దేందుకు రైతులంతా సహకరించాలని సొసైటీ అధ్యక్షుడు నాగుబండి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం సోసైటీ కార్యాలయం లో సంఘం సర్వసభ్య సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల అభ్యున్నతి కోసం సంఘం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు పండించిన పంట ను విక్రయించుకునేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులు కోసం గొర్రెలు, గేదెలతో పాటు ఇతరత్రా వ్యాపారాల కోసం రుణాలు మంజూరు, రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంఘం అభివృద్ధిలో దూసుకపోయేందుకు సహకరిస్తున్న రైతులు సిబ్బందికి పాలకవర సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శ్రీను, డైరెక్టర్ లు విజయభాస్కర్, వెంకట్రామయ్య, బాలాజి, సామేల్ సీఈవో జగదీష్, సిబ్బంది రాంబాబు ప్రవీణ్, శైలజా పాల్గొన్నారు.

# కంభంపాటి భాగ్యమ్మకు నివాళి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని శ్రీనివాస థియేటర్ రోడ్డులో నివాసముంటున్న కంభంపాటి మల్లికార్జున్ (మల్లి) మాతృమూర్తి, రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి గోపాలరావు భార్య భాగ్యమ్మ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మున్సిపాలిటీ ఛైర్మన్ కూసంపూడి మహేష్ మల్లి నివాసానికి చేరుకుని భాగ్యమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే విధంగా సత్తుపల్లి మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర వెంకట వీరయ్య భాగ్యమ్మ మరణవార్తను తెలుసుకుని కుమారుడు మల్లిఖార్జున్ కు ఫోన్ చేసి పరామర్శించి, ధైర్యంగా ఉండాలని, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో బి.ఆర్.ఎస్ నాయకులు కొత్తూరు ఉమామహేశ్వరరావు, వనమా వాసు, అంకం రాజు, చాంద్ పాషా, అద్దంకి అనిల్, గండ్ర రఘు, వల్లభనేని పవన్, వెదుళ్ళ నాగు, రామిశెట్టి కృష్ణ, దాడి రఘు, జానీ, తోట నాని తదితరులున్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి



**ప్రజాపక్షం/ మధిర :** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు 2024ను ఉపసంహరించుకోవాలని ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక జామియా మసీద్ నందు ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు ముస్లింసొదరులందరూ నల్లబ్యాడ్జీలు ధరించి మస్జీద్‌కు హాజరై తమ నిరసనను తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు 2024ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, దీనిని ముస్లిం సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని, దీనిని ప్రభుత్వం ఉపసంహరించే వరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు షేక్‌మహమ్మద్‌గౌసుద్దీన్, ముస్లిం పెద్దలు సయ్యద్ రషీద్‌సాబ్, సయ్యద్ మక్బూల్‌జాని, రబ్బాని, అజీముద్దీన్, బుడన్ పాల్గొన్నారు.

# నేడు జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహావిష్కరణ

**- హాజరుకానున్న తుమ్మల, మట్టా రాగమయి**



**ప్రజాపక్షం/ తల్లాడ :** జిల్లా కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహావిష్కరణ కార్యక్రమం శనివారం తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో జరుగనున్నట్లు తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. శుక్రవారం జక్కంపూడి కృష్ణమూర్తి నివాసం వద్ద జక్కంపూడి కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహావిష్కరణకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీనాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌కుమార్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. వైరా మండలం స్టేజి పినపాక నుండి తుమ్మల నాగేశ్వరరావుకు ఘన స్వాగతం పలికి అక్కడి నుండి బైక్ ర్యాలీతో బిల్లుపాడు గ్రామానికి తీసుకువచ్చి కృష్ణమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరణ చేసిన అనంతరం వారి చేతుల మీదుగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించటం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పిఆర్‌టియూ మండల అధ్యక్షులు ఎస్ శంకర్ అన్నారు. శుక్రవారం పిఆర్‌టియూటిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఇచ్చిన పిలుపులో పిఆర్‌టియూ మండల ఉపాధ్యాయులు తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ జీపీఎఫ్, టిఎస్‌జీఎల్ఐ, ఎస్ఎల్ బిల్లులను విడుదల చేయాలని, డిఏ, పిఆర్‌సి ప్రకటించాలన్నారు. అదే విధంగా పొదిలి సత్యనారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు. అనంతరం నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో పిఆర్‌టియూ రాష్ట్ర మహిళా కార్యదర్శి కే పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి బాబురావు, వై ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు టీ ఈశ్వర్, బి రామారావు, మండల మహిళా ఉపాధ్యక్షులు డి పదజ్మ, కోశాధికారి బి రమేష్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం టి కిషన్‌రావు, వీరేశం, పిఆర్‌టియూ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ జగన్ పాల్గొన్నారు.

# గోర్ బోలి భాషను అధికార భాషగా గుర్తించాలి



**ప్రజాపక్షం/కారేపల్లి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గోర్ బోలి భాషను అధికార భాషగా గుర్తించి, భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల సింగరేణి మండల ఏఐబిఎస్ఎస్ ఖమ్మం జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ భానోత్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ కీలక నిర్ణయం గిరిజనుల భాషా హక్కులను పరిరక్షించడంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని ప్రతిబింబిస్తోందని తెలిపారు. గినిజనుల సాంస్కృతిక అభివృద్ధికి, భాషా పరిరక్షణకు ఇది గణనీయమైన ముందడుగు అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతోనే ఈ తీర్మానం సాధ్యమైందని, ఇది గిరిజనుల హక్కుల కోసం పోరాడే ప్రతి ఒక్కరికీ గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో ఈ తీర్మానం కేంద్ర ప్రభుత్వ అంగీకారంతో సఫలీకృతమవాలని ఆశిస్తూ, యావత్ గిరిజన సమాజం తరపున ముఖ్యమంత్రికి హృదయపూర్వకం కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు




**ప్రజాపక్షం/మణుగూరుః** మణుగూరు ఎక్సలెంట్ ఈ.ఎం హై స్కూల్‌లో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంజాన్ మాసం చివరి శుక్రవారం కావడంతో ముందుగా ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బొంబాయి కాలనీకి చెందిన మొల్సాబ్ ఇస్మాయిల్ మాట్లాడుతూ రంజాన్ మానవత్వాన్ని మేలుకోలిపే పవిత్రమైన మాసం. మానవాళికి మంచి జీవన మార్గాన్ని సూచించే దివ్య పర్వదినం అని అన్నారు. రంజాన్ మాసాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరించే ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బాను ఖాన్, కరెస్పాండెంట్ జే.ఎం ఖాన్ పాల్గొని రంజాన్ మత సామరస్యానికి ప్రతీక. ఇది స్ఫూర్తిని అందించే పవిత్రమైన పండుగ. ప్రతి ఒక్కరూ దాని సారాన్ని తెలుసుకొని సద్భావంతో జీవించాలి అని అన్నారు. మణుగూరు ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంజాన్ స్ఫూర్తిని అందరికి చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.

# జిల్లా రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగిన జక్కంపూడి

**- మంత్రి తుమ్మల ప్రధాన అనుచరుడిగా జిల్లాలో ప్రత్యేక గుర్తింపు**
**- పార్టీ ఏదైనా అభివృద్ధే ఆయన మంత్రం**
**- బిల్లుపాడులో కనివిని ఎరగని రీతిలో విగ్రహ ఏర్పాట్లు**







**ప్రజాపక్షం/ తల్లాడ :** ఖమ్మం ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో రాజకీయ ఓనమాలు తెలిసిన వారికి జక్కంపూడి కృష్ణమూర్తి పేరు తెలియదనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆ పేరే ఉమ్మడి జిల్లాలో ఒక బ్రాండ్‌లా మారుమోగింది. 40ఏళ్ల ఘన చరిత్ర కలిగిన రాజకీయ నేపథ్యం ఉన్న ఆయన జిల్లాలో తనదైన శైలిలో రాజకీయ పాత్ర పోషించారు. రాష్ట్ర సీనియర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రధాన అనుచరుడిగా ఉంటూ జిల్లాలో అభివృద్ధి పనులను తీసుకురావడంలో ప్రత్యేక చొరవ చూపించారు.

**జనతా పార్టీలో రాజకీయ ప్రస్థానం...**

1976 సంవత్సరంలో జక్కంపూడి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. అప్పటి జిల్లా నాయకులు చేకూరి కాశయ్య ఆధ్వర్యంలో జనతా పార్టీలో రాజకీయ అరంగ్రేటం చేశారు. రాజకీయంగా తొలి అడుగులను ప్రారంభించారు.

**1978లో సర్పంచ్‌గా....**

తల్లాడ మండలంలోని రామచంద్రపురం, బిల్లుపాడు, వెంకటగిరి గ్రామాలను కలుపుకుని గ్రామసర్పంచ్‌గా ఆయన విజయం సాధించారు. సర్పంచ్‌గా గెలిచిన తర్వాత వెనుతిరిగి చూడకుండా గ్రామ అభివృద్ధిలో తనవంతు పాత్ర పోషించారు.

**1983లో టిడిపిలో చేరిక...**

1983 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధినేత స్వర్గీయ ఎన్‌టి రామారావు టిడిపిని స్థాపించి రాజీయాల్లో పెనుమార్పు తీసుకువచ్చారు. జక్కంపూడి ఆనాడు తమ్ముల నాగేశ్వరరావుతో పాటు టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుతో అత్యంత సన్నిహిత్యం కలిగి ఉన్నాడు. ఆయన చేరికతో తల్లాడ మండలంలో భారీగా తెదేపాలో వలసలు ఊపందుకున్నాయి.

**1996లో తల్లాడ సొసైటీ చైర్మన్‌గా...**

తల్లాడ సొసైటీ చైర్మన్‌గా జక్కంపూడి కృష్ణమూర్తి 1996లో విజయం సాధించారు. అప్పుడు తల్లాడ, కల్లూరు మండలాలను కలుపుకుని పోయే విధంగా సాగర్ కాలువలను తీసుకువచ్చి ఈ ప్రాంత రైతులు పంటలు సాగు చేసుకునే విధంగా ఆయన కృషి చేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శిగా, మధిర నియోజకవర్గ ఇన్‌చార్జిగా విధులు నిర్వహించి పార్టీలో కీలక భూమిక పోషించారు.

**2014లో టిఆర్ఎస్‌లో చేరిక...**

ఆనాడు సీనియర్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావుతో పాటు ఆయన టిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనతికాలంలోనే తుమ్మలకు మంత్రి పదవి రావడంతో ఆయన అండతో తల్లాడ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. తల్లాడ మండలంలోని చుట్టుపక్కల రహదారులు, లింక్ రోడ్లు తీసుకురావటంలో జక్కంపూడి కీలకపాత్ర పోషించారు. ఆనాడు బురదలో మంత్రి తమ్ములను తీసుకువచ్చి రోడ్లు పోసే విధంగా కృషి చేయటంతో ఇప్పటికీ కూడా తుమ్మల చొరవతోనే అభివృద్ధి చేశానని ఆయన అనేక బహిరంగ సభల్లో చెబుతుంటాడు.

**2013, 2018లో సతీమణి ప్రేమలత విజయం...**

తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామ సర్పంచ్‌గా ఆయన సతీమణి ప్రేమలత రెండు దఫాలు విజయం సాధించారు. గ్రామ అభివృద్ధితో పాటు చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధిలో కూడా కీలకపాత్ర పోషించారు. పార్టీలతో సంబంధం లేకుండా అభివృద్ధి విషయంలో వెనకడుగు వేయకుండా నిధులు తీసుకువచ్చారు.

**కనివిని ఎరుగని రీతిలో విగ్రహం ప్రారంభానికి సన్నాహాలు...**

జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతలు కలిగిన జక్కంపూడి కృష్ణమూర్తి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఈ నెల 29వ తేదీన విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు ఎంపి రఘురాంరెడ్డి, పలువురు సినీ ప్రముఖులు, జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలను ఆహ్వానించారు. గత పదిరోజుల నుండి ఈకార్యక్రమాల విజయవంతంలో ఆయన కుమారులు ప్రముఖపాత్ర పోసిస్తున్నారు.

**తండ్రికి తగ్గ తనయుడిగా కిషోర్....**

తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న ప్రముఖ కాంట్రాక్టర్, ఆయన కుమారుడు జక్కంపూడి కిషోర్ రాజకీయాల్లో కీలక పాత్ర భూమిక పోషిస్తున్నారు. తండ్రి లేని లోటును ఆయన తీరుస్తూ గ్రామ ప్రజలకు, తల్లాడ మండల ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. రాజకీయంగా నిత్యం ప్రజలతో మమేకమవుతున్నారు. తండ్రి విగ్రహ ప్రారంభం ఏర్పాట్లల్లో తనమునకలై విజయవంతంలో కీలకపాత్ర పోషిస్తున్నారు.

# పంజాబ్ రైతులపై దాడులు అమానుషం

**మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య**




**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** శుక్రవారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్కేఎం రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ, ఆప్ నేతృత్వంలోని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు కార్పొరేట్ అనుకూల కేంద్ర ప్రభుత్వం ముందు లొంగిపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఎస్కేయం సమస్యల పరిష్కారానికి ఆందోళనకు పిలుపునిస్తుంది. అణచివేతకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉండాలని, నిరసన తెలిపే హక్కును కాపాడాలని కోరుతుంది అని అన్నారు. భగవంత్ సింగ్ మాన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, పంజాబ్ పోలీసులు జగ్జిత్ సింగ్ దల్లెవాల్ శ్రవాన్ సింగ్ పాంధర్‌లతో సహా 350 మంది రైతు నాయకులు కార్యకర్తలను అరెస్టు చేసి జైలులో పెట్టారు. ఖనౌరి శంబు సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న రైతుల గుడారాలు వేదికలను పోలీసులు కూల్చివేసి, ట్రాక్టర్ ట్రైలర్లు, ట్రాలీలు ఇతర ఉపకరణాలను బలవంతంగా తొలగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఖానౌరి, షాంబు పంజాబ్ సరిహద్దులను ఆందోళన చేస్తున్న రైతులు, కేంద్ర ప్రభుత్వ ఆదేశం మేరకు హర్యానా పోలీసులు పరిపాలన మూసివేశారు. రైతు సంఘాల్లో రుణ మాఫీ వంటి నిజమైన, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్ల కోసం అప్పుడు పోరాడుతోంది. నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులకు లాభదాయకమైన ధరను నిర్ధారించడం ద్వారా భారతదేశంలో ప్రతిరోజూ సగటున 31 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నందున వారిని అప్పుల నుండి విముక్తి చేయడం ద్వారా రైతుల పోరాటాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని అన్నారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం రూ.16 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలను మాఫీ చేసింది. కానీ ఒక్క రూపాయి రైతు రుణాన్ని కూడా మాఫీ చెయ్యలేదని అన్నారు. పంజాబ్ రైతుల నిరసనకు కేంద్రంగా ఉంది. భారతదేశం అంతటా రైతులను దోచుకోవడానికి దోపిడీ చేయడానికి ఎటువంటి అడ్డంకులు ఉండకుండా పంజాబ్‌లో రైతు ఉద్యమాన్ని అణచివేయడం కార్పొరేట్ శక్తుల వ్యూహం అయితే, పంజాబ్ భారతదేశం ప్రపంచవ్యాప్తంగా ప్రజల చరిత్ర ప్రజల శాంతియుత నిరసనపై అణచివేత ప్రయత్నం మరింత భారీ దృఢ నిశ్చయంతో కూడిన పోరాటాలను రేకెత్తిస్తుందని, చివరికి నిరంకుశత్వాన్ని కూలదోస్తుందని వెల్లడిస్తుంది భగవంత్ మాన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే విధి అని ఎస్‌కెఎం దృఢంగా నమ్ముతుందని అన్నారు. పంజాబ్ నరేంద్ర మోడీ అమిత్ షా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతుల నిరసనను కూడా అణచివేయడానికి తీవ్రంగా కృషి చేస్తోందని ఈచర్యలను యావత్ కార్మిక వర్గం రైతు వర్గం ప్రజలు ఖండించాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతు సంఘం కార్మిక వర్గం నాయకులు ముద్దా బిక్షం, జాటోతు కృష్ణ, అమర్లపూడి రాము, కల్లూరి కిషోర్, కోబల్, గోకినపల్లి ప్రభాకర్, బుర్ర వెంకన్న, మాచర్ల సత్యం, పెదబోయిన సతీష్, వై.గోపాలరావు, సలీం, సురేష్, పంతులు, ఏం.రాజశేఖర్, లక్ష్మణ్, నాగేశ్వరరావు, దాసరి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపుల పేరుతో
# గిరిజన గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తున్న వారిపై చర్యలు చేపట్టాలి

**సిపిఐ డిమాండ్**



**ప్రజాపక్షం/మణుగూరుః** గిరిజన గ్రామాల్లో ఇసుక ర్యాంపుల పేరుతో అల్లరి సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన పట్టణ కార్యవర్గ సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ గోదావరికి రెండు వైపులా ఉన్న పినపాక నియోజకవర్గం భద్రాచలం నియోజకవర్గం లో సుమారు 20 కి పైగా ఇసుక ర్యాంపుల ద్వారా గిరిజన సొసైటీలు ఏర్పరిచి, వారి సంఘాల ద్వారా ప్రభుత్వం ఇసుక తరలింపు జరుగుతోందని, 2009 సంవత్సరం నుండి పినపాక నియోజకవర్గం లో మణుగూరు మండలం రామంజవరం పంచాయతీలో ప్రారంభమైందని, ప్రకృతిలో కూడిన ఇసుక సంపద ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయలు ఆదాయం తెచ్చిపెడుతుందని మరియు సుమారు 4000 మంది గిరిజన సొసైటీల ద్వారా ఆదాయం పొంది గిరిజనులు, ఇసుకను తరలించే పదివేల లారీ యజమానులు మరియు వారి డ్రైవర్స్ క్లీనర్స్ 20,000 మంది, లారీలకు ఇసుక దొరలకుండా పట్టాలు కట్టే కూలీలు సుమారు 6000 మంది పైగా కూలీలు పనిచేస్తున్నారని, వీరే కాకుండా వాటి మీద ఆధారపడే చిన్న సన్నకారు వ్యాపారస్తులు కొన్ని వందల మంది ఇసుక తరలింపు సంపదలో అనేకమంది ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మందికి సంపద ఆదాయం వచ్చే గోదావరి తల్లి పండించే పంటలో ప్రభుత్వం మరియు పైన పేర్కొన్న వారందరికీ వేల కోట్ల రూపాయల జీవనబృత్తి అందిస్తుందన్నారు. 2009 సంవత్సరంలో ప్రారంభమైన ఇసుక ర్యాంపుల ద్వారా కాంట్రాక్టర్లు అనేకమంది ఈ వ్యాపారం నడిపించి కొంతమంది ఇసుక వ్యాపారం ద్వారా బాగుపడ్డారు కొందరు నష్టపోయారన్నారు. సుమారు 16 సంవత్సరాల వరకు ఇసుక వ్యాపారం వలన ఎలాంటి గొడవలు లేకుండా నియోజకవర్గంలో ఇసుక తరలింపు కొనసాగాయి. గతంలో ఎమ్మెల్యే అనుచరులు ఎమ్మెల్యే పేరు చెప్పి అమాయక గిరిజనులను అడ్డుపెట్టుకొని గిరిజనేతరులు రిటైర్ అయిన కార్మికులు ఇండ్ల మీద దౌర్జన్యంగా ఫిర్యాదులు ఇప్పించి పేద ప్రజల దగ్గర లక్షల రూపాయలు వసూలు చేశారని, ఈ విషయమై గతంలో గత ఎమ్మెల్యే దృష్టికి అనేక సార్లు సిపిఐ పార్టీ తీసుకెళ్లడం జరిగిందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే వీటిపై దృష్టి సారించి అందరికీ గిరిజనులు గిరిజన ఇతరులకు ఇబ్బందులు లేకుండా చూడాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీ కుమారి, పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్, సహాయ కార్యదర్శి చింతల దశరథం, ఎస్ వి నాయుడు కార్యవర్గ సభ్యులు ఆధర్ల రాములు, కన్నెబోయిన ప్రసాద్, దొండేటి ఏడుకొండలు, కొత్తపల్లి సీతారాములు, జక్కుల రాజబాబు, తోట రమేష్ పాల్గొనగా రావుల రాములు అధ్యక్షత వహించారు.

# సింగరేణి సివిల్ అధికారుల వల్ల నష్టపోతున్న కాంట్రాక్ట్ కార్మికులు



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ లో కొంతమంది సివిల్ అధికారుల అవినీతి,స్వార్థం, నిర్లక్ష్యం వల్ల కాంట్రాక్ట్ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని దీనిపై సింగరేణి ఉన్నతాధికారులు విచారించి వెంటనే చర్యలు తీసుకొని, కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయాలని, సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు యర్రగాని కృష్ణయ్య డిమాండు చేశారు. శుక్రవారం కార్పొరేట్ లో సివిల్ డిపార్ట్మెంట్, వాటర్ సప్లై,హాస్పటల్ ఏరియా సివిక్ తదితర పని ప్రదేశాలలో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ, గత కొంతకాలంగా కార్పొరేట్ లో కొంతమంది సింగరేణి సివిల్ అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, రిటైర్మెంట్ కి దగ్గర్లో ఉన్నాము కాబట్టి అందిన కాడికి దోచుకోవాలన్న పద్ధతిలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ, కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. సివిల్ అధికారుల నిర్లక్ష్యంపై, అవినీతి అక్రమాలపై గతంలో లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసినప్పటికీ పట్టించుకోని కారణంగా మరీ విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వైద్య పరీక్షలు సీఎంపిఎఫ్ నెంబర్లు ఇవ్వడం లేదని, సింగరేణి తో సంబంధం లేని బయట వ్యక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి సీఎంపిఎఫ్ చేస్తున్నారని విమర్శించారు. విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించకుండా కొంత మంది బయటి బినామీ వ్యక్తులకు ఖాతాలలో వేతనాలు చెల్లిస్తున్నారని అన్నారు. కొంతమంది కాంట్రాక్టర్లు సీఎంపిఎఫ్ లేని కాంట్రాక్ట్ కార్మికులకు వారి పూర్తి వేతనాలను బ్యాంకు ఖాతాలలో వేయవలసి ఉండగా హ్యాండ్ పేమెంట్ పేరుతో అరకొర వేతనాలు చెల్లిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇటీవల మహిళా కాంట్రాక్ట్ కార్మికులకు యాజమాన్యం చెల్లించిన మెటర్నటి బెనిఫిట్ లో కొంతమంది దళారులు, సివిల్ అధికారులు కలిసి 30 కమిషన్ తీసుకున్నారని, కాంట్రాక్ట్ కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు సీఎంపిఎఫ్ చేయవలసి ఉండగా ఒక్కొక్కరికి 5000/ నుండి 10000/ వరకు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు చెల్లించని వారి సీఎంపిఎఫ్ నెంబర్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో గతంలో ఎన్నడూ లేనివిధంగా వ్యవహరిస్తున్న కొంత మంది అవినీతి సివిల్ అధికారులపై సింగరేణి ఉన్నతాధికారులు తక్షణమే విచారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతిలో కోరుకుపోయిన అధికారులు సకాలంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు చెల్లింపులు, సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు అప్ డేట్ చేసి ఇవ్వడంలోను, పేస్లిప్పులను ఇప్పించడంలో తీవ్ర వైఫల్యం చెందుతున్నారని, సక్రమంగా రక్షణ చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. ఈ సమస్యలను పరిష్కరించని యెడల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే.నర్సింహారావు, వినోద, గణేష్, లచ్చు, భాస్కర్, సంజీవరావు, రమణ, బాలాజీ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఓబీలో రికార్డ్ తిరగరాసిన పీకే ఓసి 2



**ప్రజాపక్షం/మణుగూరుః** మణుగూరు ప్రకాశం ఖని ఓ సి 2 గని ఓబీలో రికార్డ్ సృష్టించింది. గురువారం ఒక్క రోజులో లక్ష నాలుగు వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీసి పీకే ఓ సి 2 గని మరోసారి సత్తా చాటింది. సాధారణంగా మూడు షిఫ్టులలో కలిపి రోజువారీ టార్గెట్ 62,000 క్యూబిక్ మీటర్ల ఉండగా గురువారం ఒక్క రోజు 22.5 గంటలలో(1,04,000) లక్ష నాలుగు వేల క్యూబిక్ మీటర్ల ఓబీ తీసిన మైన్ గా పీకే ఓసి 2 ఘనత సాధించింది. పీకే ఓ సి 2పీకే ఓసి 2 తన రికార్డును తానే బద్దలు కొట్టింది. 30.03.2021 రోజున 1,01,000 క్యూబిక్ మీటర్ల ఓబీ తీసి రికార్డ్ సృష్టించగా ఇప్పుడు గురువారం రోజున 1,04,000 క్యూబిక్ మీటర్ల ఓబీ తీసి తన పేరు మీదున్న రికార్డును బ్రేక్ చేసింది. వరుస ఐదేండ్లు గా బెస్ట్ పర్ఫామెన్స్202021 , 202122, 202223, 202324 ఆర్థిక సంవత్సరాల లో ప్రతి సింగరేణి డే డిసెంబర్ 23 న యాంత్రిక సామర్థ్య వినియోగంలో బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డును పీకే ఓసి 2 అందుకుంది. ఈ ఏడాది కూడా 202425 ఆర్థిక సంవత్సరం లో మరోసారి బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డును అందుకోనుంది.

**అభినందించిన సీ అండ్ ఎండి బలరాం...**

గురువారం రోజు అత్యధిక ఓబీ రావడంతో సింగరేణి సీ అండ్ ఎండి బలరాం అధికారులను, కార్మికులను, యూనియన్ ప్రతినిధులను అభినందించారు. అలాగే సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వీ. సూర్యనారాయణ, డైరెక్టర్ పీ.పీ కే. వెంకటేశ్వర్లు, మణుగూరు ఏరియా జిఎం రాంచందర్ అధికారులను, కార్మికులను, యూనియన్ ప్రతినిధులను అభినందించారు. ప్రత్యేకంగా పీకే ఓసి 2 ప్రాజెక్ట్ ఆఫీసర్ లక్ష్మీపతి గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు.

# అశ్వాపురం సంత వేలం పాట



**ప్రజాపక్షం/అశ్వాపురం:** మండల కేంద్రంలోని సంత వేలం పాట శుక్రవారం అశ్వాపురం గ్రామ పంచాయితీ ఆవరణలో అధికారులు నిర్వహించారు. 36 మంది డిపాజిటర్లు పాల్గొన్న సంత వేలం పాటను పంచాయితీ కార్యదర్శి మల్లేశం అధ్యక్షతన నిర్వహించగా సంత వేలాన్ని రూ 5లక్షల 80వేలకు గాను కుంజా ప్రసాద్ దక్కించుకున్నారు. వేలంపాట హక్కుదారులుగా ఏప్రిల్ 1వ తేదీ నుండి మార్చి 2026 వరకు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో గంట వరప్రసాద్, గ్రామ పంచాయితీ అబ్జర్వర్ ప్రేమలత, కార్యదర్శి మల్లేశం, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్సలెంట్‌లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురంలోని ఎక్సలెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ ఖాదర్ ఫెస్టివల్ స్టాల్‌ను ప్రారంభించి పాఠశాల విద్యార్థులు తయారు చేసుకుని వచ్చిన వివిధ ఆహార వంటకాలు రుచులను పరిశీలించి నగదు చెల్లించి పదార్థాలను కొనుగోలు చేశారు. అనంతరం పాఠశాలలోని మొత్తం విద్యార్థులు వారికి నచ్చిన ఆహార పదార్థాలను కొనుగోలు చేసి రుచులను ఆరగించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఖాదర్ మాట్లాడుతూ విద్యార్థులందరికి ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ మన పాఠశాలలో ఈ రోజు ఫుడ్ ఫెస్టివల్ వేడుక చేయుటం చాలా సంతోషకంగా ఉందని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ లెనిన్ మాట్లాడుతూ పాఠశాలలో ఫుడ్ ఫెస్ట్ నిర్వహించుకోవడం, విద్యార్థులు స్వతహాగా రకరకాల వంటాలు చేసుకొని రావడం, వారి యొక్క అభిరుచులు తెలుసుకోవడం, భారతీయ సంప్రదయాక వంటకాలను పరి చేయడం లాంటివి చేయడం సంతోషకరమని అన్నారు. అనంతరం ఈ ఫెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులకు , పాఠశాల ఉపాధ్యాయురాల్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# వందశాతం సబ్సిడీపై ఆయిల్ ఫామ్ మొక్కలు



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం సబ్సిడీపై ఆయిల్ ఫామ్ మొక్కులు ఇవ్వనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి బాబురావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని విత్తన ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణాల్లో స్టాక్ బోర్డులు తప్పని సరిగా ఏర్పాటు చేయాలన్నారు. అన్ని రికార్డులను యజమానులు మెయింటినెన్స్ చేయాలని తెలిపారు. యాసంగిలో 63వేల ఎకరాల్లో వరిని రైతులు సాగు చేస్తున్నారని, యూరియా కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు ఎంత అవసరం ఉన్నా యూరియా తీసుకోవాలన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగు, మునగ సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. ఆయన వెంట ఏవో వినయ్, డీలర్లు, పాల్గొన్నారు.

# గిరిజన పూజారులకు దీప ధూప నైవేద్య జీతభత్యాలు



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** రాష్ట్రంలో ఉన్న గిరిజన పూజారులకు దీప ధూప నైవేద్య జీతభత్యాలు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని త్వరలోనే పూజారాల ఖాతాల్లో జమ చేయనున్నట్లు బిజేఎంసి రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని దామరచర్ల గ్రామంలో గల ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆయన విలేకరల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీల ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి అనంతరం హామీలను విస్మరించిందన్నారు. ప్రతి పేదవాడికి ఇండ్ల కాలనీ కోసం కేంద్ర ప్రభుత్వంతో కేంద్ర ప్రభుత్వం మాట్లాడటం జరిగిందన్నారు. దీంతో స్పందించిన మోడీ వెంటనే అమలు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నేడు జరిగిఏ సమావేశానికి జాతీయ యూత్ ప్రెసిడెంట్, ఎన్ఎస్పి ధీరజ్ శర్మ, తెలంగాణ సెక్రటరీ యా పవర్, తదితర జాతీయ నాయకులు వస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో నాయకులు రాందాస్, ఐల్లయ్య, మల్లేష్, సీతా కుమారి, కుంజ నాగేంద్రబాబు, సైదా సోము, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం దొంగలు దొరికారు..

-అంతా ప్లాన్ ప్రకారమే చోరీ..
-బియ్యం తరలించింది రెండు వాహనాలలో పట్టుబడ్డ కొందరు..
-పరారీలో మరికొందరు...
-కేసును ఛేధించిన ఎస్.ఐ హరిత, సిబ్బందికి రివార్డులు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలోని చిన్న కోరుకొండి గ్రామంలో గల రేషన్ షాప్ నుండి 189 బస్తాల రేషన్ బియ్యాన్ని దొంగిలించిన దొంగలు ఎట్టకేలకు పట్టుబడ్డారు. అర్ధరాత్రి రెండు వాహనాల్లో వచ్చిన దొంగలు చెడి చప్పుడు చేయకుండానే 189 బస్తాల బియ్యాన్ని దర్జాగా లోడ్ చేసుకొని పారిపోయారు. దొంగతనం కేసును చాలెంజ్ గా తీసుకున్న కల్లూరు ఎస్సై హరిత చేదించి ఉన్నతాధికారుల చేత ప్రశంసలు పొందడంతో పాటు, రివార్డ్‌ను సైతం దక్కించుకున్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఏసీబీ రఘు చోరీ వివరాలను తెలియజేశారు. వైరా మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన ఓర్సు హనుమంతురావు అలియాస్ హనుమంతు, అతని అన్న ఓర్సు కృష్ణ అలియాస్ దొర అను వారు గత కొన్ని సంవత్సరాలుగా గ్రామాల్లో రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేసి, అమ్మి వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతుండేవారని, అత్యాశకి పోయి పెద్దమొత్తంలో రేషన్ బియ్యం దొంగతనం చేసి అమ్మి, ఎక్కువ డబ్బులు సులభంగా సంపాదించాలనే కృతనిశ్చయంతో, గతంలో వారికి అక్రమ వ్యాపారానికి సహకరించే కొండకోడిమ గ్రామానికి చెందిన నల్లబోతుల ఉదయ్, వెలిశాల చందు, ఎన్టీఆర్ జిల్లా నెమలి గ్రామానికి చెందిన అశోక్ లేలాండ్ వ్యాన్ డ్రైవర్ గరిడేపల్లి జగదీష్ అలియాస్ సాయి లకు బియ్యం దొంగతనం చేసి డబ్బులు సంపాదించే ఐడియా చెప్పగా, వారు కూడా దానికి ఒప్పుకోవటంతో ఓర్సు హనుమంతు, ఓర్సు కృష్ణ అలియాస్ దొర లు చిన్న కోరుకొండి గ్రామంలోని కిష్టారం రోడ్ లో గల రేషన్ షాపులో దొంగతనం చేయడానికి పథకం రచించి, ఈ నెల 16న రేషన్ షాప్‌కు బియ్యం వచ్చిన విషయం తెలుసుకుని, విషయాన్ని ఉదయ్, చందు, గరిడేపల్లి జగదీష్ లకు చెప్పి, వైరా మండలం దాచారం గ్రామానికి చెందిన నలుగురు కూలీలను దొంగ బియ్యం లోడింగ్ అని చెప్పకుండా కూలికి మాట్లాడుకుని, జగదీష్ వ్యాను తో పాటు మరో అశోక్ లేలాండ్ వ్యాన్ ని కిరాయికి మాట్లాడుకుని, అందరూ కలిసి 16న అర్ధరాత్రి సమయంలో చిన్నకోరుకోండి రేషన్ షాపు వద్దకి వచ్చి, షాప్ తాళం పగలగొట్టి అందులో గల 180 బస్తాల రేషన్ బియ్యం (90 క్వింటాళ్లు) ను రెండు వ్యాన్లలో నింపుకుని, గతంలో బియ్యం నిల్వ చేసే ఎన్.టి.ఆర్ జిల్లా నెమలి గ్రామానికి చెందిన కూరాకుల మురళి ఇంటి వద్దకు తీసుకెళ్లి, అందులోని 110 బస్తాలను తెల్ల సంచుల్లోకి మార్చి, కేజీ 20 రూపాయలు చొప్పున 25 క్వింటాలను గంపలగూడెం మండలం వినగడప గ్రామ శివారు కోళ్ల ఫారం యజమాని కాంతారెడ్డికి రూ.50 వేలకు, మరో 30 క్వింటాళ్లను వత్సవాయి మండలం లింగాల గ్రామానికి చెందిన నరసింహారావు అనే వ్యాపారికి రూ.60 వేలకు అమ్ముకుని సొమ్ముచేసుకున్నారన్నారు. మిగిలిన 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కూరాకుల మురళి ఇంటి వద్ద నిలువ చేసి, అమ్మే ప్రయత్నం చేస్తుండగా కల్లూరు పోలీస్ వారికి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం నెమలి గ్రామంలోని కూరాకుల మురళి ఇంటి వద్దకు వెళ్ళి అక్కడ ఉన్న ఓర్సు హనుమంతు, గరిడేపల్లి జగదీష్ అలియాస్ సాయి, నల్లబోతుల ఉదయ్, కూరాకుల మురళిలను అరెస్టు చేసి, వారి వద్ద ఉన్న నగదును రూ.30వేలు, 35 క్వింటాళ్ల రేషన్ బియ్యం, ఒక అశోక్ లేలాండ్ వాహనం, 110 ఖాళీ గోనె సంచులు స్వాధీనం చేసుకుని జప్తు చేయడమైనదన్నారు. పరారీలో ఉన్న ఓర్సు దొర, చందు, దొంగ సొత్తు కొనుగోలు చేసిన కాంతారెడ్డి, నరసింహారావు ల గురించి ప్రత్యేక బృందంతో గాలింపు చర్యలు చేపట్టడమైనదన్నారు. అరెస్ట్ చేసిన వారిని సత్తుపల్లి కోర్టు నందు హాజరు పరిచినట్లు ఏసిపి రఘు తెలిపారు. రేషన్ బియ్యం దొంగలను పట్టుకొనుటలో చాకచక్యంగా వ్యవహరించిన సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తిలింగయ్య, ఎస్ఐ హరిత, పోలీస్ సిబ్బంది ని అభినందించి రివార్డులు అందజేశారు.

# ఎండాకాలం వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు వడదెబ్బ లక్షణాలు నివారణ చర్యలు తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి అవగాహన కార్యక్రమంను ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున వడదెబ్బ ఒక్కోసారి ప్రాణాంతకం తీవ్ర అస్వస్థత కలిగించవచ్చు అని, అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వడదెబ్బ సోకిందని ఈ విధంగా నిర్ధారించాలని, శరీరం అధిక ఉష్ణోగ్రత అనగా 40 డిగ్రీల సెంటిగ్రేడ్ లేదా అంతకంటే ఎక్కువ ఉండటం, ఆందోళన గందరగోళంగా హడావుడిగా ఉండడం, చెమటలు లేకపోవడం వల్ల చర్మం వేడిగా పొడిగా, ఎర్రబడినట్లుగా ఉండటం, నాడి హృదయం స్పందనలు వేగంగా ఉండటం, శ్వాస నెమ్మదిగా తీసుకోవడం, తీవ్రమైన తలనొప్పి, వికారం లేదా వాంతులు అనిపించడం వంటి లక్షణాలు కనిపించినప్పుడు వడదెబ్బగా నిర్ధారించవచ్చు అని తెలిపారు. అత్యవసరమైతే 108కి కాల్ చేసి సహాయం వచ్చే వరకు నీడలోనూ ఉంచి తడి బట్టతో శరీరాన్ని తుడుస్తూ ఉండాలని తెలిపారు. అదే విధంగా వైద్య సహాయము ఎప్పుడు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. వ్యక్తి మూర్చలో స్పృహ కోల్పోవడం లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి తీవ్రమైన లక్షణాలను కనిపిస్తే, ఇంటి వద్ద చికిత్స పొందిన 15 నిమిషాల్లో వ్యక్తి పరిస్థితి మెరుగు పడకపోతే, గుండె జబ్బులు మధుమేహం మూత్రపిండాల వ్యాధులు వంటి వ్యాధి కలిగిన వారిని సకాలంలో, సరిగ్గా చికిత్స చేయకపోతే వడదెబ్బ ప్రాణాంతకం కావచ్చని గుర్తుంచుకోవాలని తెలిపారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ప్రకాశరావు, హెల్త్ అసిస్టెంట్ రామదాసు, ఆరోగ్య కార్యకర్తలు ప్రేమలత, జ్యోతి, ఆశా కార్యకర్త సీతమ్మ పాల్గొన్నారు.

# ట్రైకార్ రుణాల రద్దు అన్యాయం

-గిరిజనుల పట్ల ప్రభుత్వ వైఖరి మారాలి
-రౌండ్ టేబుల్ సమావేశంలో గిరిజన సంఘాల నేతలు




**ప్రజాపక్షం/ఖమ్మం :** గిరిజన నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి ఏర్పడిన ట్రైకార్ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం అన్యాయమని, అనాలోచిత చర్య అని గిరిజన సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన నిరుద్యోగుల నోట్లో కాంగ్రెస్ ప్రభుత్వం మట్టికొట్టేవిధంగా వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు. తెలంగాణ గిరిజన సమాఖ్య, గిరిజన సంఘం, సేవాలాల్ సేన సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం గిరిజన భవన్‌లో రౌండ్ టేండ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నేతలు మాట్లాడుతూ నాలుగేళ్ల కాలంలో మంజూరైన ట్రైకార్ రుణాలు లబ్దిదారులకు ఇవ్వకుండా రూ. 219 కోట్లను రద్దు చేసిందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల పట్ల వివక్షను కొనసాగిస్తుందని వారు తెలిపారు. రాజీవ్ వికాస్ పథకం హడావుడిగా ప్రవేశపెట్టి గతంలో మంజూరైన నిరుద్యోగులకు రుణాలు రద్దు చేయడం ప్రభుత్వానికి సరైంది కాదన్నారు. 16 మాసాల కాలంలో గిరిజనులకు ఇచ్చిన ఏ హామీని ఈ ప్రభుత్వం నిలబెట్టుకోలేదన్నారు. దీనిని నిరసిస్తూ ఏప్రిల్ మూడున అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు చేయాలని ఏప్రిల్ ఏడున హైదరాబాద్ గిరిజన కార్పోరేషన్ కార్యాలయాన్ని ముట్టడించాలని రౌండ్ టేండ్ సమావేశంలో నిర్ణయించారు. బానోత్ భరత్, బాదవత్ శ్రీనివాస్ నాయక్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన సమావేశంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి, గిరిజన సంఘం నాయకులు భూక్యా వీరభద్రం, సేవాలాల్ సమితి నాయకులు బానోత్ కిషన్‌నాయక్ తదితరులు ప్రసంగించగా ఈ సమావేశంలో గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి బోడా వీరన్న, వివిధ సంఘాల నాయకులు భూక్యా నాగేశ్వరరావు, అజ్మీర శోభన్, బానోత్ హరిచంద్, తేజావత్ సీతారాములు, శంకర్ నాయక్, బానోత్ జగన్నాథం, పాల్తియా శ్రీనివాస్, బోడా రమేష్, కృష్ణానాయక్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తాటి రామయ్య మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలంలోని గొందిగూడెం గ్రామ పంచాయితీలో తాటి రామయ్య మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు, సూదిరెడ్డి గోపిరెడ్డిలు ముఖ్య అతిథులుగా వచ్చి టోర్నీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు గిరిజనులు అన్ని రంగాలలో ముందుండాలని వారి యొక్క మానసిక ఆత్మస్థైర్యాన్ని నిలబెట్టే విధంగా ఆటలలో మెలుకువలు నేర్చుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు. ఈకార్యక్రమంలో సర్వేశ్వరరావు, యూత్ లీడర్ ఉప్పునూతల, గొండిగూడెం కొత్తూరు మాజీ సర్పంచ్ సూరిబాబు, క్రీడాకారులు, క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరజీవి గోపయ్యకు ఘన నివాళి




**ప్రజాపక్షం/ఇల్లందు:** మండల పరిధిలోని ఇందిరానగర్ శాఖ మాజీ సీపీఐ కార్యదర్శి కాకాటి గోపయ్య 17వ వర్థంతి పురస్కరించుకుని పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈమేరకు ఎస్.కే.వలీ పతాకాన్ని ఆవిష్కరించి శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాస శ్రీనివాస్ మాట్లాడుతూ..మంచినీటి సమస్య, విద్యుత్ సమస్య కోసం అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబసభ్యులు భద్రమ్మ, కుమారులు ఎల్లెందర్ రమేశ్, రమిత మాజీ సర్పంచి లలిత, చింతల సరోజ, నట్టా విజయ్, వీరారెడ్డి, అంజయ్య గౌడ్, ఈర్ల రవి, మారబోయిన గట్టయ్య, రమేశ్, అబ్జల్ తదితరులున్నారు.

# ఎంపీడీఓ, మిషన్ భగీరథ కార్యాలయాన్ని ముట్టడించిన గుడిసెవాసులు




**ప్రజాపక్షం/ఇల్లందు:** మండల పరిధిలోని దేవులపల్లి యాకయ్య నగర్ గుడిసెవాసులు గత నాలుగు రోజులుగా ఇంటిస్థలాలు కేటాయింపు, ఇంటి నెంబర్లు, విద్యుత్, రహదారులు తదితర మౌళిక సౌకర్యాలు కల్పించాలని రిలే నిరాహారదీక్షలో భాగంగా ఎంపీడీఓ, మిషన్ భగీరథ కార్యాలయాలను ముట్టడించారు.. కార్యాలయాల ముట్టడికి వెళ్తున్న సీపీఎం నాయకులను, గుడిసెవాసులను ఇల్లందు పోలీసులను అడుగగా కొంతసేపు వాగ్వాధంతో పాటు, ఎంపీడీఓ రావాలని మండుటెండల్లో నినాదాలిస్తూ బయటనే కూర్చుంటే తనకేమి సంబంధం లేనట్లుగా కనీస సమాధానం చెప్పకుండా వెళ్లిపోవడాన్ని నిరసిస్తూ గుడిసెవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. గత ఆరేళ్లుగా ఇళ్ల స్థలాల పోరాటం నిర్వహించి గుడిసెలు వేసుకున్న పేదలకు కనీస సౌకర్యాలు కల్పించకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు అబ్దుల్ నభీ, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్‌రావు, వజ్జ సురేశ్, వీరభద్రం, వెంకన్న, కౌసల్య, కోటమ్మ, రాజు, నాగమణి, భవాని, రసూల్‌బీ, వైకుంతం, హుస్సేన్, జ్యోతి, కమల తదితరులు పాల్గొన్నారు.

# శాంతిని నెలకొల్పుతున్న పవిత్ర రంజాన్ మాసం

## కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని ఉల్లాసంగా ఇఫ్తార్ విందులో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ





**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్:** మతసామరస్యాన్ని చాటుతూ లౌకిక విలువలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని, అందుకు పండుగలు దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్బులో కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండేలా స్థాయి ఇఫ్తార్ విందు కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక నమాజు అనంతరం ఉపవాస దీక్ష విరమించిన ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ రంజాన్ మాసంలో నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతాభావం పెంచుతున్నాయని అన్నారు. ప్రజల ఆచార వ్యవహారాలను గౌరవిస్తూ ప్రభుత్వం పండుగల సమయాల్లో అధికారిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. పవిత్ర రంజాన్ మాసం సమాజంలో శాంతిని నెలకొల్పుతుందని, ప్రజల, కులాలు, మతాల మధ్య గద్వేషాలను దూరం చేస్తుందన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు చేపట్టిన కఠినమైన ఉపవాస దీక్షలు వారి కుటుంబాలతో పాటు సమాజంలో శాంతిని, ప్రేమను నెలకొల్పడానికి, సోదర భావం, దాతృత్వాన్ని పెంచడానికి దోహదపడుతుందని, ప్రజాస్వామ్య దేశంలో కులమతాలకతీతంగా మతసామరస్యాన్ని చాటి చెబుతోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికోసం, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులకు తాను చేస్తున్న కృషికి ప్రజలు, అధికారులు సహకరించి మరింతగా ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్, మత గురువులు మహమ్మద్ మునావర్ హుస్సేన్, అబ్దుల్ అజీజ్ మంజార్, మత పెద్దలు జహంగీర్ షరీఫ్, రబ్ సాబ్, అబీద్ హుస్సేన్, జావీద్ సాటే, బాసిత్ భాయ్, ఖాద్రి, యాకుబ్, సిపిఐ నాయకులు దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళి, తూము చౌదరి, నాగా సీతారాములు, పల్లపోతు సాయి, మాజీ కౌన్సిలర్స్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# నిష్పాక్షపాతంగా పనిచేయడం దృక్పథంగా మారాలి

## -ఉద్యోగుల పదవి విరమణ కార్యక్రమంలో కలెక్టర్



**ప్రజాపక్షం/ఖమ్మం :** నిష్పాక్షపాతంగా పనిచేయడం అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులకు సూచించారు. సీనియర్ అధికారుల అనుభవాలను జూనియర్ అధికారులు పరిగణలోకి తీసుకుని విధులు నిర్వర్తించాలన్నారు. పదవి విరమణ పొందుతున్న ఆరుగురు ఉద్యోగుల పదవి విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైరా నియోజక వర్గం కొణిజర్ల ఎంపిసిహెచ్‌లో ఫార్మసిస్టు ఎం. మల్లికార్జునరావు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయ డిప్యూటీ ఐవోఎస్ బాలాజీ, ఆర్అండ్‌బిలో ఈఈగా చేస్తున్న ఎం. బాలహేమలత, తిరుమలాయపాలెం తహసీల్దార్ రామకృష్ణ, డిఆర్‌డిఏ ఈవో సత్యవతి, ఖమ్మం బాలికల హాస్టల్ వంట మనిషి సిహెచ్ రాధ పదవి విరమణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఎప్పుడు ఉద్యోగంలోకి వచ్చారు, ఎక్కడెక్కడ పనిచేశారు అంటూ పదవి విరమణ చేయనున్న ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. పదవి విరమణ పొందుతున్న వారిలో నలుగురితో కలిసి ఎనిమిది నెలలుగా పనిచేయడం సంతోషకరమన్నారు. సుదీర్ఘకాలం ఉద్యోగులుగా సేవలు అందించడం అభినందనీయమన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ఉద్యోగంలో ఏ మేరకు సేవలు అందించామన్నదే ప్రధానమన్నారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ, డిఆర్‌వో పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జవహర్ నవోదయ విద్యాలయం వార్షిక దినోత్సవం





**ప్రజాపక్షం/కూసుమంచి :** విద్యతోనే మనకు అస్తిత్వం లభిస్తుందని, మన జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలం పాలేరు లోని జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన వార్షిక దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అందరికీ విద్య అందించేందుకు మన దేశంలో సుదీర్ఘ పోరాటాలు జరిగాయని, గతంలో రాజుల కొడుకులకు, ప్రముఖులకు మాత్రమే చదువుకునే అవకాశం ఉండేదని తెలిపారు. చదువు లేకపోతే మన అస్తిత్వం కోల్పోతామని, ప్రతి చిన్న అంశంలో ఇతరులపై ఆధారపడి జీవించాల్సి ఉంటుందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1950 నుండి అందరికీ సమానంగా చదువు దక్కాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం ఆలోచన చేపట్టిందని అన్నారు. మన జీవన ప్రమాణాలు పెంచుకునేందుకు విద్య తప్పనిసరి అని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం మనం బాగా చదువుకుంటే భవిష్యత్తులో మన అమ్మా, నాన్నలను బాగా చూసుకోవచ్చని అన్నారు. గతంలో తల్లిదండ్రులకు వివిధ కారణాల వల్ల చదువుకునే అవకాశం లభించలేదని, ప్రస్తుతం మనకు నవోదయ పాఠశాల వంటి అద్భుతమైన చోట చదువుకునే అవకాశం వచ్చిందని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులు వారి అమ్మా నాన్నలకు, టీచర్లకు అత్యధికంగా గౌరవం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. మనకు విద్యాబుద్ధులు అందించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ టీచర్లు బోధిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులకు ఆరోగ్యం బాగా లేకపోయినా పిల్లల కోసం పని చేస్తారని, మనం ఏం చేసినా వారి రుణం తీర్చు కోలేమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులంతా పుస్తకాలు చదివే అలవాటు అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు ఒక గంట సమయం పుస్తకాలు చదివేందుకు కేటాయించాలని, పరీక్షల కోసం కాకుండా విజ్ఞానం కోసం చదవాలని కలెక్టర్ తెలిపారు. ఫోన్లతో గడిపే సమయాన్ని పూర్తిగా తగ్గించుకోవాలని , సామాజిక మాధ్యమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. మనం రెగ్యులర్ గా చదవడం అలవర్చు కుంటే క్రమశిక్షణ, మంచి ప్రవర్తన ఏర్పడుతుందని అన్నారు. కఠినమైన ప్రవేశ పరీక్షకు ఉత్తీర్ణత సాధించి నవోదయ విద్యాలయాల్లో సీటు సాధించారని అన్నారు. మనకు లభించిన అవకాశం ద్వారా మరో నలుగురికి ఎలా సహాయపడాలి అనే ఆలోచన చేయాలని, ఇతరులను ఎప్పుడు చిన్నచూపు చూడవద్దని కలెక్టర్ తెలిపారు. జీవితంలో మన లక్ష్యాలను సాధించిన తర్వాత సమాజంలో మరో నలుగురు అభివృద్ధి చెందేందుకు మనమంతా సహకారం అందించాలని, ఇతరులకు సహాయం చేయడంలో వచ్చే సంతృప్తి మనం ఎంత ఎత్తుకు ఎదిగిన దక్కదని కలెక్టర్ తెలిపారు. మనం జీవితం ఎలా గడిపాం అనే దానిపై చరిత్రలో మనకు స్థానం లభిస్తుందని అన్నారు. పాఠశాలలో స్నేహితులు ఒకరికి మరొకరు చదువులో సహాయం చేసుకోవాలని, ఒకరు బలహీనంగా ఉన్న పాఠ్యాంశాలను మరొకరు బోధించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులంతా భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగి దేశానికి గొప్ప పేరు తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ వెంకట రమణ, పేరెంట్ టీచర్స్ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేయండి : కలెక్టర్

**ప్రజాపక్షం/ఖమ్మం :** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద షెడ్యూల్ కులాల నిరుద్యోగ యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఎస్సి నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించబడిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆసక్తి, అర్హత కలిగిన నిరుద్యోగ యువకులు ఇందుకోసం రూపొందించిన ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా ఏప్రిల్ ఐదు లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని అవసరమైన పత్రాలను జతపర్చి మండల ప్రజాపాలన సేవా కేంద్రంలోనూ, పట్టణ ప్రాంతాల్లోని అభ్యర్థులు మున్సిపల్ కమిషనర్ లేదా జోనల్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు ఎస్సి కార్పోరేషన్ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి మైనార్టీ నిరుద్యోగ యువకులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని మైనార్టీ సంక్షేమ అధికారి పురంధర్ తెలిపారు. ఏప్రిల్ ఐదు లోగా దరఖాస్తులను అందజేయాలన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి పరామర్శ

## -రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్



**ప్రజాపక్షం/ఖమ్మం :** రెండు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నేతలు శుక్రవారం పరామర్శించారు. ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెంలో మిర్చికి గిట్టుబాటు ధర లేక ఆత్మహత్య చేసుకున్న బోనగిరి ఉప్పలయ్య కుటుంబాన్ని రైతు సంఘం ఖమ్మంజిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, రైతు సంఘం నేతలు మిడికంటి వెంకటరెడ్డి, యడ్లపల్లి శంకరయ్య, ఏలూరి భాస్కర్‌రావు, కృష్ణయ్య తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన తర్వాత గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఎన్ని ఆందోళనలు చేసినా ప్రభుత్వం మిర్చి ధరపై స్పందించకపోవడంతో రైతులు నిరాశ నిస్పృహాలకు గురవుతున్నారని రమేష్ తెలిపారు. రైతు కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని మిర్చికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ఖమ్మంలో మిర్చిబోర్డు ఏర్పాటు చేయాలని రమేష్ డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని లేనిపక్షంలో రైతు సంఘం తరుపున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# మిషన్ భగీరథ ఎస్ఈగా శేఖర్



**ప్రజాపక్షం/ఖమ్మం :** మిషన్ భగీరథ ఎస్ఈగా శేఖర్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆయన మర్యాదపూర్వకంగా కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూలమొక్కను శేఖర్ అందించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు.

# మైనార్టీల హక్కులను విస్మరిస్తున్న పాలకులు

## -ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు సైదా



**ప్రజాపక్షం/ఖమ్మం :** ముస్లిం మైనార్టీల హక్కులను పాలకులు విస్మరిస్తున్నారని తన్జిమ్ ఎ ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె సైదా ఆరోపించారు. శుక్రవారం జరిగిన ఇన్సాఫ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంజాన్ పర్వదిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు ఇచ్చే తోఫాను ఇవ్వకుండా ముస్లింలకు అన్యాయం చేసిందన్నారు. ఇమామ్‌లకు మౌజం లకు ఇచ్చే వేతనాలను కూడా నిలిపివేసి ముస్లింల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష ప్రదర్శించిందన్నారు. ముస్లింలను ఓటు బ్యాంకింగ్‌గా వాడుకుందని సైదా ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం యావత్ ముస్లింలు వ్యతిరేకిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లును తెచ్చి వక్ఫ్ ఆస్తులను కేంద్ర ప్రభుత్వం లాక్కునే ప్రయత్నం చేస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ముస్లింలందరూ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. పాలకులు ఇకనైనా ముస్లిం వ్యతిరేక చర్యలను ఉపసంహరించుకోవాలని సైదా కోరారు. ఈ సమావేశంలో జాని, అస్లాం, యూసుఫ్, రషీద్, గౌస్‌మియా, వివిధ ముస్లిం సంఘాల పెద్దలు పాల్గొన్నారు.